క్లుప్తంగా

విద్యార్థులకు కంటి పరీక్షలు



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కంటి వైద్య పరీక్షలను వైద్యాధికారి రత్నాకర్ నిర్వహించారు. జిల్లా ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో పరీక్షలు చేసి అవసరమున్న వారికి కంటి చుక్కల మందులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం లచ్చయ్య, ఏఎన్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత



ప్లేట్లు, గ్లాసులతో విద్యార్థులు

జూలపల్లి: కాచాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు, గ్లాసులను గ్రామానికి చెందిన తాటిపెల్లి సత్తయ్య అందజేశారు. 60 మందికి ప్లేట్లు, గ్లాసులు సరిపోక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని సోమవారం పంపిణీ చేశారు.

రోడ్డుకు మరమ్మతు

పెద్దపల్లిరూరల్: శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చేందుకు తాత్కాలికంగా మరమ్మతు పనులు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్‌మియా అన్నారు. సోమవారం పనులను ప్రారంభించారు.

నేడు వయోవృద్ధుల దినోత్సవం

పెద్దపల్లిరూరల్: కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవుఫ్‌ఖాన్ తెలిపారు.

రాజేందర్‌కు డాక్టరేట్

గోదావరిఖనిటౌన్: రామగుండం లయన్స్ క్లబ్ చైర్మన్, ఆర్‌ఎంపీ, పీఎంపీ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కుంజపురం రాజేందర్ హైదరాబాద్‌కు చెందిన ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో డాక్టరేట్ అందుకున్నారు.

కేసు నమోదులో జాప్యంతో ఆత్మహత్యాయత్నం

గోదావరిఖని: ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు జాప్యం వల్లే దళిత కార్మికుడు కోరే శంకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య ఆరోపించారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు బి.రాజయ్య, కొంకటి లక్ష్మణ్, బొంకూరి మధు, కాంపల్లి సతీశ్, ఇరుగురాల కిష్టయ్య, ఆకునూరి బాలఅంకుశ్, బత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్

ఎలిగేడు: ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆశిస్తున్న పోలు సత్యనారాయణ సోమవారం ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రారంభించారు.

సహకార సంఘం సేవలు విస్తరిస్తాం

మంథని: మంథని సహకార సంఘ సేవలను మరింత విస్తరించి మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని సహకార సంఘ చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘ మాజీ చైర్మన్ మాదాడి సత్యనారాయణరెడ్డికి సంతాపం తెలిపారు. ప్రముఖ న్యాయవాది మాదాడి ప్రభాకర్‌రెడ్డిని సన్మానించారు. సంఘ కార్యదర్శి మామిడాల అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైరెక్టర్లు తదితరులున్నారు.

పంచాయతీ కార్యాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో సురేశ్

ముత్తారం: హరిపురం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ఎంపీడీవో సురేశ్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సవ్యకు సూచించారు.

ముల్కనూర్‌కు దీటుగా సుల్తానాబాద్ సొసైటీ

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



సుల్తానాబాద్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: ముల్కనూర్ సొసైటీకి దీటుగా సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘం ముందుకెళ్లడం శుభపరిణామమని పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీవో రామ్మోహన్, అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, బ్యాంకు మేనేజర్ శశిధర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత, సంఘ కార్యదర్శి భూరుగు సంతోష్, డైరెక్టర్లు కూకట్ల ఓదెలు, గెల్లు పద్మ, గాజుల రాజమల్లు, పన్నాల రాములు, సురేశ్‌రెడ్డి, పాచ మల్లమ్మ, సుగుణాకర్, లచ్చయ్య, కమలమ్మ, రాజయ్య, గోపయ్య తదితరులున్నారు.

సుల్తానాబాద్‌రూరల్: చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం రూ.17.50లక్షలు వెచ్చించి నిర్మించిన గోదాంను కేడీసీసీ అధ్యక్షుడు కొండూరి రవీందర్‌తో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు.

ఓదెల: గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఓదెల గ్రామంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎక్సైజ్ శాఖ సుల్తానాబాద్ సీఐ గురునాథ్, ఎస్సై సత్యనారాయణరాజు, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం



కుమ్మరికుంటలో పౌర హక్కులపై సమావేశం

జూలపల్లి: కుమ్మరికుంటలో సోమవారం తహసీల్దార్ స్వర్ణ పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. పౌరులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్‌ఐ సందీప్‌రెడ్డి, ఎంపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం సింగిరెడ్డిపల్లిలో సివిల్ రైట్స్ డేను మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నిహారిక ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు. ఆలిండియా అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకుడు బూడిద సమ్మయ్య, ఆర్‌ఐ మహేశ్, సంతోష్, కార్యదర్శి నజమా, వీఆర్‌ఏ రాజేశ్, గోదావరిఖని టూటౌన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: దళిత కాలనీల్లో సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సుభాష్‌నగర్‌లో సమావేశం నిర్వహించారు. ఎస్సై శ్రవణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కుల వివక్ష చూపిస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని తహసీల్దార్ ఎండీ వకీల్ అన్నారు. పెద్దంపేట గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, డీటీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు: ధూళికట్టలో కుల వివక్ష పాటిస్తున్నారా, ఆలయాల ప్రవేశం తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతం



చికిత్స పొందుతున్న రమేశ్

కాల్వశ్రీరాంపూర్: మీర్జంపేట గ్రామంలో వ్యవసాయ బావులకు సరఫరాయ్యే ట్రాన్స్‌ఫార్మర్‌కు సోమవారం మరమ్మతు చేస్తుండగా.. కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రమేశ్ అనే ప్రయివేటు ఉద్యోగి గాయాలపాలయ్యాడు. విద్యుత్ సరఫరా కావడమే ప్రమాదానికి కారణమైందని గ్రామస్తులు పేర్కొన్నారు. బాధితుడి ఛాతి, వీపు, తొడ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. విసిరివేయబడినట్లుగా పడటంతో ఎముకలు విరిగాయా అనే అనుమానాలను కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

అగ్గి తెగులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



అబ్బాపూర్‌లో వరి పంట పరిశీలిస్తున్న ఏవో ప్రత్యూష

జూలపల్లి: వరి పంటలో వాతావరణ మార్పులతో వచ్చే అగ్గి తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు ముందస్తుగా చేపట్టాలని మండల వ్యవసాయాధికారి తంబ ప్రత్యూష సూచించారు. అబ్బాపూర్‌లో సోమవారం వరి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఏఈవో కిరణ్మయి, రాకేశ్, శ్రీవాణి, రైతులు తదితరులున్నారు.

పేదల ఇళ్లకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న ముత్యంరావు

జ్యోతినగర్: సీపీఎం ఆధ్వర్యంలో భూపోరాటాల ద్వారా పేదలు నిర్మించుకున్న ఇళ్లకు ప్రభుత్వం పట్టాలను వెంటనే అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎర్రవల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ భగత్‌సింగ్ కాలనీ శాఖ మహాసభ మహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సీపీఎం జెండాను గీతాంజలి ఆవిష్కరించారు. కార్యదర్శి పుష్ప సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శాఖా కార్యదర్శిగా సీహెచ్ పుష్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి రామాచారి, సరిత, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా సాయిలుగౌడ్



ముత్తారం: లక్కారంకు చెందిన పంజాల సాయిలుగౌడ్ గ్రామ గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ అధ్యక్షుడిగా బత్తిని ధనంజయ్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. సాయిలుగౌడ్, ధనంజయ్‌గౌడ్‌ను కుల పెద్దలు సన్మానించారు. పంజాల కుమారస్వామి, తాళ్లపల్లి తిరుపతిగౌడ్, వీరగోని తిరుపతిగౌడ్ తదితరులున్నారు.

మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా రాజేందర్

ధర్మారం: మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా తన్నీరు రాజేందర్ గెలుపొందారు. మండల కేంద్రంలోని గౌతమిబుద్ధ ఫంక్షన్ హాల్‌లో ఎన్నికలు నిర్వహించారు. రాజేందర్‌కు 180 ఓట్లు, మంద శ్రీనివాస్‌కు 178 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా కొత్త మోహన్, కోశాధికారిగా అడువాల రవి ఎన్నికయ్యారు.

ఆదివారం మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఒక వర్గం వారు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. సోమవారం మరో వర్గం వారు పోటాపోటీగా అధ్యక్ష పదవికి పోటీ పడి ఓటింగ్ ద్వారా నియమించుకోవడం చర్చనీయాంశమైంది.

ఆలయంలో అన్నదానం



శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామానికి చెందిన ముత్యాల గౌతంరెడ్డి ఆలయంలో ప్రత్యేక అర్చనల అనంతరం అన్నదానం చేశారు. మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పాలకుల అనిల్, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేశ్, లెక్కల వజ్రారెడ్డి, ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్, వెంకటరమణ, శంకరయ్య తదితరులున్నారు.

త్రయోదశి పూజలు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో త్రయోదశి పురస్కరించుకొని స్వామివారికి రుద్రాభిషేకాన్ని ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు నిర్వహించారు.

శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

రామగుండం: ప్రజల భద్రతకు పాటుపడేందుకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అంతర్గాం ఎస్సై బోయ వెంకటస్వామి తదితరులున్నారు.

రామగిరి: తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని మంథని సీఐ బి.రాజుగౌడ్ అన్నారు. సోమవారం రామగిరి కస్తూర్బా బాలికల పాఠశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

ధర్మారం: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం షీటీం పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. రామగుండం సీపీ ఆదేశాల మేరకు షీటీం ఏఎస్‌ఐ మల్లన్న ఆధ్వర్యంలో పోలీసులు సమావేశం నిర్వహించారు. షీటీం మహిళా కానిస్టేబుల్ స్నేహలత మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై వివరించారు. షీటీం సిబ్బంది సురేశ్, ఎస్‌వో విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ సంబరాలు



జ్యోతినగర్: బతుకమ్మతో విద్యార్థులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ట్రినిటి డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ యుగంధర్, మహిళా అధ్యాపకులు స్వప్న, స్వాతి, అనూష, ప్రోగ్రాం అధికారి తాజుద్దీన్ బాబా పాల్గొన్నారు.

ధర్మారం: మండల కేంద్రంలోని సాందీపని పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కరస్పాండెంట్ పుస్కూరి రామారావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతంపై వినతి

ఓదెల: జీలకుంట గ్రామంలో వినాయక, దుర్గామాత మండపాలను కాపాడాలని మాజీ ఎంపీటీసీ రౌతు జలపతి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. జీలకుంట గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నం.563బై2లో 30 ఏళ్లుగా వినాయక, దుర్గామాత ఉత్సవాలను జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఆకునూరి రాజయ్య ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేశారని వాపోయారు.

బయో మైనింగ్‌పై అవగాహన

పెద్దపల్లిరూరల్: ఇంటింటికీ వెళ్లి సేకరించిన తడి, పొడి చెత్తను డంపింగ్ యార్డులో బయో మైనింగ్ చేసే పద్ధతిపై ట్రినిటి డిగ్రీ విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అవగాహన కల్పించారు.

వీరేశ్వర యూత్ ఆవిర్భావ వేడుకలు

రామగిరి: సెంటనరీకాలనీలోని వీరేశ్వర యూత్ ఆవిర్భావ వేడుకలను సోమవారం నిర్వహించారు. కొప్పుల గణపతి, మర్రి ఓదెలుయాదవ్, కస్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కరీంనగర్: గోదావరిఖనిలోని మార్కండేయకాలనీ వాణి విద్యావిహార్ హైస్కూల్‌లో 1993–94 సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు అమరేందర్‌రావు, అరుణశ్రీ, ఇందుమతి, వెంకటేశ్వర్లును సత్కరించారు.

వీహెచ్‌పీ ప్రదర్శన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో సోమవారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. హిందూ దేవాలయాల నిర్వహణ బాధ్యతలను ధార్మిక సంస్థలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్‌రావు, విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో అంధకారంపై ఫిర్యాదు

ఓదెల: ఓదెల గ్రామంలో అంధకారం నెలకొందని గ్రామానికి చెందిన వీహెచ్‌పీ నాయకుడు తాటికొండ కృష్ణమాచారి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు.

ఆక్రమణలు వెలికితీయాలి

సుల్తానాబాద్: జిల్లాలోని కుంటలు, చెరువులు, శిఖం భూముల్లో ఆక్రమణలకు గురైన వాటిని వెలికితీయాలని మత్స్యకారులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. గరిగె శ్రీనివాస్, అంజయ్య, విశ్వనాథం, రాజు, తిరుపతి పాల్గొన్నారు.



కమాన్‌పూర్: కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికుల చిత్రమిది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టడంతో.. బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య పెరిగింది. స్టాప్‌ల వద్ద బస్సులను ఆపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్సుల సంఖ్యను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
డీఎం, మంథని, సెల్ నం.: 9959225923

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

రైతుల కోసం పోరాటం ఆగదు

సుల్తానాబాద్: రైతుల కోసం బీజేపీ పోరాటం ఆగదని జిల్లా మాజీ అధ్యక్షుడు రావుల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ కోర్టుకు గతంలో నమోదైన కేసుకు హాజరైన సందర్భంగా మాట్లాడారు. పొల్సాని సంపత్‌రావు, తంగెల్ల రాజేశ్వర్‌రావు, బెజ్జంకి దిలీప్, ఎర్రోళ్ల శ్రీకాంత్ తదితరులున్నారు

రుణమాఫీ చేయాలి

గోదావరిఖని: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయాలని కోరుతూ ఈనెల 1న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు.

ఓపెన్ తరగతులను సద్వినియోగం చేసుకోండి

ముత్తారం: మండలంలో బడి, ఇంటర్ మానేసిన విద్యార్థుల కోసం ఓపెన్ టెన్త్, ఇంటర్ తరగతుల నిర్వహణకు అడవిశ్రీరాంపూర్ జెడ్పీ పాఠశాల మాంజూరయ్యిందని ఎంఈవో ఇరుగురాల ఓదెలు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆర్థిక, పలు కారణాలతో విద్య మానేసినవారు అడవిశ్రీరాంపూర్ జెడ్పీ పాఠశాలలో నిర్వహించే ఓపెన్ తరగతులను వినియోగించుకోవాలని కోరారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో సోమవారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	16	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	04	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	03	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	10	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	17	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	31	448
పార్వతీపురం స్పెషల్	27	672
పార్వతీపురం సాధారణ	20	336

- వేములవాడ

సింగరేణి వార్తలు

క్వాలిటీ జీఎంకు సన్మానం



సన్మానిస్తున్న అధికారులు

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా క్వాలిటీ జీఎం పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కేవీరావును సోమవారం ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేవీరావు దంపతులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఇన్‌చార్జి జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏఐటీయూసీ ప్రతినిధి రాజు, సీఎంవోఏఐ ప్రతినిధి శ్రావణ్, సీనియర్ పీవో హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. కేవీరావును ఆర్జీ–2 ఎల్వీ సూర్యనారాయణను సన్మానించారు. వకీల్‌పల్లి ప్రాజెక్టు అధికారి ఎ.నెహ్రూ, ఎస్‌వోటూ జీఎం ఎస్.సంతోష్‌కుమార్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్‌కుమార్, డీజీఎం సివిల్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

రామగిరి: చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఏపీఏ ఏరియాలోని ఎంవీటీసీలో 48 రోజులు శిక్షణ పూర్తయిన డిపెండెట్లకు సోమవారం జీఎం కార్యాలయంలో పోస్టింగ్ ఉత్తర్వులను అందజేసి మాట్లాడారు. ఎస్‌వోటూ జీఎం బి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, సివిల్ విభాగాధిపతి రాజేంద్రప్రసాద్, ఎంవీటీసీ మేనేజర్ మల్లన్న, జూనియర్ అసిస్టెంట్ క్రాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

గోదావరిఖని: ఎన్ మైనస్ వన్, పీహెచ్‌డీ కల్పించాలని కోరుతూ హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నాయకులు జక్కుల నారాయణ, రామచందర్, రాజేశ్, కుమారస్వామి, రాజు, స్వామి పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి కార్మికులకు అమలు చేస్తున్న ప్లే డే, పీహెచ్‌డీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని హెచ్‌ఎంఎస్ సంఘం ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ కొమ్ము ముధునయ్య, కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ అన్నారు. సోమవారం యైటింక్లయిన్ కాలనీ హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వీరయ్య, మల్లారెడ్డి, స్వామి, సత్యనారాయణ, మహమ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీఎంవోకు సన్మానం

గోదావరిఖని: పదోన్నతి పొందిన సింగరేణి ఏరియా ఆసుపత్రి ఏసీఎంవో రాజ్‌కుమార్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. సీనియర్ న్యాయవాది వేల్పుల మురళీధర్‌యాదవ్, ముస్కె రవికుమార్, డాక్టర్ విష్ణుమూర్తి, ఆఫీస్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 సీనియర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ విరమణ పొందిన రేనా రాజలింగును సోమవారం జీఎం ఎల్వీ సూర్యనారాయణ సన్మానించారు.

సన్మానం

మంథని: 37 సంవత్సరాలు ఉపాధ్యాయురాలిగా పని చేసి విరమణ పొందిన కొండేల శ్యామలను సోమవారం సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మంథనిలోని గంగాపురి గౌతమినగర్ మండల ప్రాథమిక పాఠశాలలో ఆమె సేవలను ప్రశంసించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు.